రైతుల సమస్యలు పరిష్కరించండి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న లక్ష్మణ్‌నాయక్

ఖమ్మం రూరల్, నవంబర్ 18: మండలంలోని గుండాల తండా రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు ఏదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్ కోరారు. సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌ను కలిసిన వినతిపత్రం అందజేశారు. ఇటీవల వచ్చిన భారీ వరదలకు పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నప్పటికి నేటి వరకు నష్ట పరిహారం అందలేదన్నారు. విద్యుత్‌స్థంబాలను, ట్రాన్స్‌ఫార్మనర్లను తిరిగి పునరుద్ధరణ చేయించి అందుబాటులోకి తీసుకరావాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతులు బాలునాయక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న సండ్ర

సండ్రను సన్మానిస్తున్న అయ్యప్పస్వాములు

సత్తుపల్లి, నవంబర్ 18: పట్టణంలోని అయ్యగారిపేటకు చెందిన నాగళ్ల శ్రీనివాసరావు కుమారుడు నాగళ్ల భాస్కరస్వామి సోమవారం తన స్వగృహంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజలో మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై స్వామికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్‌రావు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకట్‌లాల్, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మెట్టా ప్రసాద్, మల్లూరి అంకంరాజు, నరుకుళ్ల శ్రీను, వల్లభనేని పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే మంజూరు చేయాలి

బోనకల్లు, నవంబర్ 18: ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు యంగల ఆనందరావు, కిలారు సురేశ్ సోమవారం జరిగిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి నాటికి ఇళ్లకు ముగ్గులు పోసి పేదలకు దీపావళి కానుక ఇస్తామని, ఈ నెల 5,6 తేదీల నుంచి దరఖాస్తులను స్వీకరించి గ్రామసభల్లో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పారన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివిధ సందర్భాల్లో చెప్పిన మాటలు నీటి మీద రాతలు గాను ఉన్నాయని, ఆచరణ మాత్రం శూన్యమన్నారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సీపీఐ నాయకులు గుంపుల జయరాజు, జీ మనీష, సీపీఎం నాయకులు చింతల ఏడుకొండలు పాల్గొన్నారు.

టీబీ, కుష్ఠు వ్యాధులపై ప్రజలకు అవగాహన

మధిర, నవంబర్ 18: మండల ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య రివ్యూ సమావేశంలో సోమవారం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్, కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ వీ వెంకటేశ్వర్లు క్షయ, కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ టీబీ, కుష్ఠు వ్యాధులకు ప్రభుత్వం ఆరోగ్య సిబ్బంది ద్వారా ఉచితంగా మందులను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో బాలత్రిపురసుందరి, ఆరోగ్య పర్యవేక్షకులు లంకా కొండయ్య, ఐకేపీ సీసీలు భారతి, రమాదేవి, కోటిరెడ్డి, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ వితరణ

ఎర్రుపాలెం, నవంబర్ 18: మండలంలోని భీమవరం జడ్పీహెచ్‌ఎస్‌లో మంచినీళ్లు తాగేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల అవస్థలను చూసిన దాత యరమల పూర్ణచంద్రారెడ్డి రూ.లక్ష తన సొంత డబ్బులతో వాటర్‌ప్లాంట్‌ను వితరణ చేశారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారెడ్డి, యరమల శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

ఎర్రుపాలెం, నవంబర్ 18: మండలంలోని జమలాపురం గ్రామానికి చెందిన వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి జమలాపురంలోని తన ఫ్యాన్సీ షాపు వద్ద సెల్‌ఫోన్ పోయిందని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంకటేశ్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టి ఏఎస్సై గోపాలరావు ఫోన్‌ను ట్రేస్ చేసి సోమవారం వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఎస్సై చేతుల మీదుగా అందజేశారు.

పత్తి కొనుగోలుదారులు లైసెన్స్‌లు కలిగి ఉండాలి

కారేపల్లి, నవంబర్ 18 : గ్రామాల్లో పత్తి కొనుగోలు చేసే వ్యాపారులు ప్రభుత్వ లైసెన్స్‌లు తప్పకుండా కలిగి ఉండాలని ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారేపల్లిలో సీసీఐ కొనగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కచ్చితంగా ఎలక్ట్రానిక్ కాంటాలను ఉపయోగించాలన్నారు. సీసీఐ కేంద్రంలో ఇప్పటివరకు 6వేల క్వింటాల పత్తిని కొనగోలు చేసినట్లు తెలిపారు. రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ బావ్‌సింగ్, సీసీఐ సెక్రటరీ నరేష్ పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు

సత్తుపల్లిటౌన్, నవంబర్18: సందర్భంగా ఆషా మెమోరియల్ ఆధ్వర్యంలో పట్టణంలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఆషా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మట్టా దయానంద్, ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటిల్లో గెలుపొందిన క్రీడాకారులు సోమవారం బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో సత్తుపల్లి టీఎన్‌బీ టీం, మణుగూరు మజ్జుటీం ఫైనల్‌లో తలపడగా ఆషా క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచినా మణుగూరు మజ్జుటీంకు మొదటి బహుమతి రూ.50 వేలు, కప్, రన్నరప్‌గా నిలిచిన టీఎన్‌బీకు రూ.30 వేలు, కప్‌ను మట్టా దంపతుల కుమార్తెలు విపంచి, విరాజీ అందజేశారు. టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్, మ్యాన్‌ఆఫ్‌ది సీరిస్, బెస్ట్‌బౌలర్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్‌చైర్మన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు తదితతరులు పాల్గొన్నారు.

'వాణి' విద్యార్థుల ప్రతిభ

వైరాటౌన్, నవంబర్ 18 : మధిరలో ఈ నెల 15, 16వ తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి బాలోత్సవంలో స్థానిక వాణి వివేకానంద పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వాణి తెలిపారు. ఎం.సాయిప్రసన్న, షేక్ సుల్తాన్ మహమ్మద్ ప్రతిభ కనబర్చారు. కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్దన్, ఉపాధ్యాయులు షేక్ బేగం, డాన్స్ మాస్టర్ కిరణ్, ఉమా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

తేమ శాతం ఆధారంగా ధర చెల్లింపు

ఖమ్మం రూరల్: రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, మామిళ్లగూడెం: రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం రూరల్, నవంబర్ 18: జిన్నింగ్ మిల్లుకు వచ్చే పత్తిపంటను మద్దతు ధరపై కొనుగోలు చేయాలని, తేమ శాతం ఆధారంగా రైతులకు చెల్లింపులు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని పొన్నెకల్ జిన్నిగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ సెంటర్‌ను అదనపు కలెక్టర్ పీ శ్రీజ, శిక్షణ కలెక్టర్ మృణాళ్ శ్రేష్టతో కలిసి సందర్శించారు. పత్తి పంట ఎన్ని ఎకరాల్లో పండించారు, ఎప్పుడు తెచ్చారు, తేమశాతం ఎంత ఉంది, తదితర వివరాలను కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. పంటలో తేమశాతం 8 ఉంటే క్వింటా రూ.5,721 మద్దతు ధర వస్తుందన్నారు. జిన్నింగ్ మిల్లుకు వచ్చిన తరువాత తేమశాతం రాని పక్షంలో రైతులు రవాణ ఖర్చులు నష్టపోతున్నారని, గ్రామాల వద్ద, పొలాల వద్ద తేమశాతం పరిశీలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు పంటను ఆరబెట్టి సీసీఐ కేంద్రాలకు తీసుకవచ్చి విక్రయించుకోవాలని, మద్దతు ధర కంటే ఎక్కువగా ప్రైవేట్ వ్యాపారస్తులు పెడితే అక్కడే అమ్మాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ బీ హరినాథబాబు, సెక్రటరీ పీ వీరాంజనేయులు, ఏవో ఉమానగేశ్, ఏఈవో హిమబిందు, రైతులు పాల్గొన్నారు.

కాల్‌సెంటర్ ఫిర్యాదులను డిజిటలైజ్ చేయాలి

మామిళ్లగూడెం, నవంబర్ 18: కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కాల్ సెంటర్‌కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. ఐడీవోసీలోని కాల్‌సెంటర్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన.. అక్కడ నమోదైన ఫిర్యాదుల వివరాల గురించి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటి సర్వే, ధాన్యం, పత్తి కొనుగోళ్లు వంటి అంశాల్లో ప్రజలకు, రైతులకు ఏవైనా సమస్యలుంటే 1077 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. అలాగే, వచ్చిన ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం చూపాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను ప్రతి రోజూ డిజిటలైజ్ చేసి అదనపు కలెక్టర్‌కు నివేదిక ఇవ్వాలని సూచించారు. అదనపు కలెక్టర్ శ్రీజ, శిక్షణ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాభిప్రాయ సేకరణ

బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో అవసరమైన రిజర్వేషన్ల దమాషాను నిర్ణయించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఐడీవోసీలో మంగళవారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా వర్గాలు, సంఘాల ప్రజలు హాజరై ఉదయం 10:00 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బీసీ కమీషన్ ప్రతినిధులకు రాత పూర్వకంగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు.

వినతులు త్వరితగతిన పరిష్కరించాలి

మామిళ్లగూడెం, నవంబర్ 18: వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై సమర్పించిన వినతులను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డిలతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. బోనకల్ మండలం మోటమర్రికి చెందిన మరీదు వెంకన్న తన కూతురుకు బీసీ గురుకులంలో 6వ తరగతిలో సీటు ఇప్పించాలని, నేలకొండపల్లి మండలం చెరువుమాదారం గ్రామానికి చెందిన ఎస్‌కే పాషా మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ కోర్సు పూర్తి చేసిన తనకు ఆరోగ్య శాఖలో ఉద్యోగం ఇప్పించాలని, రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్‌నగర్ కాలనీకి చెందిన ఉమాదేవి తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని అర్జీలు సమర్పించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు పరిష్కారం కోసం పంపించారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డీఆర్వో రాజేశ్వరి, డీఆర్‌డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'24న పది వేల మందితో ఆర్యవైశ్య వనసమారాధన'

సమావేశంలో మాట్లాడుతున్న చిన్ని కృష్ణారావు

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 18: కార్తీక మాసం సందర్భంగా ఈ నెల24న పది వేల మంది ఆర్యవైశ్య కుటుంబ సభ్యులతో వనసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సంఘం ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు తెలిపారు. నగరంలోని ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, వేములపల్లి వెంకటేశ్వరరావులతో కలిసి ఆయన మాట్లాడారు. ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా ఈ నెల 24న ఖమ్మంలోని చెరుకూరి వారి మామిడితోటలో వనసమారాధన కార్యక్రమాన్ని, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

వాలీబాల్ పోటీల్లో వైరా విద్యార్థి ప్రతిభ

ప్రతిభ కనబరిచిన మధు విద్యాలయం విద్యార్థి

వైరాటౌన్, నవంబర్ 18 : మెదక్ జిల్లా చేగుంటలో ఈ నెల 16 నుండి 18వ తేదీ వరకు జరిగిన బాలుర అండర్-14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు ప్రథమస్థానంలో నిలిచి విజయకేతనం ఎగురవేసింది. వైరాలోని మధు విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న తాళ్లూరి రామ్‌చరణ్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. టీఎస్ఎన్ చారి జట్టుకు కోచ్‌గా, టీమ్ మేనేజర్‌గా వ్యవహరించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.

వాల్యాతండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ఆర్ రఘురామరెడ్డి

ఖమ్మం రూరల్, నవంబర్ 18: మండలంలోని కాచిరాజుగూడెం పరిధి వాల్యాతండాలో ఏదులాపురం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కొనుగోళ్లు వేగంగా జరిపి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బీ హరినాదరెడ్డి, సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్, మండల వ్యవసాయశాఖ అధికారి ఉమానగేశ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి'

ఖమ్మం, నవంబర్ 18: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు త్వరగా పరిష్కారం చూపాలని కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ అధికారులకు సూచించారు. నగరంలోని కేఎంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వాటిని ఆయా శాఖల అధికారులకు రిఫర్ చేసి త్వరగా పరిష్కారం మార్గం చూపాలని ఆదేశించారు.

పంట సాగుకు అడ్డుపడే వారిపై చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న ఈసాల ఎర్రయ్య

కారేపల్లి, నవంబర్ 18 : తన సొంత భూమిలో పంట సాగు పనులు చేయకుండా కొంతమంది వ్యక్తులు అడ్డు తగులుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు ఈసాల ఎర్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమట్లగూడెం రెవెన్యూ పరిధిలో ఉన్న తన భూమిలో పనులు చేస్తుంటే ఈసాల వెంకన్న, భరత్, కృష్ణకాంత్, సాయి అడ్డుపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై కలెక్టర్, హైకోర్టును ఆశ్రయించగా తమకు అనుకూలంగా తీర్పు వచ్చినట్లు వెల్లడించారు. ఆ నలుగురిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఈసాల కృష్ణయ్య, ఎరిపోతుల సుగుణమ్మ, ఈసాల పెద్ద ఎర్రయ్య, కొడెం సత్యం, ఈసాల బాయమ్మ, కొడెం ఉమ, ఈసాల విజయ, కొడెం రమ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాజ్యోతిబాపూలే విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మధిరరూరల్, నవంబర్ 18: శ్రీరామభక్త సీతయ్య కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో మధిరలో జరిగిన 27వ జాతీయస్థాయి మధిర బాలోత్సవ్‌లో వనంవారి కృష్ణాపురం మహాత్మా జ్యోతిబాపూలే (బాలురు) గురుకుల విద్యార్థులు సంగీతం, నాట్యం, తెలుగు పద్యాలు, వ్యాక్యానం, విచిత్ర వేషధారణ, జానపద నృత్యాలు, జానపద గ్రూప్ నృత్యాల్లో ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కోసం కళాపరిషత్ వారు చేసిన కృషి అభినందనీయమని ప్రిన్సిపాల్ రేగండ్ల శ్రావణి అన్నారు. దేశభక్త గీతాలు సీనియర్స్ విభాగంలో సీహెచ్ జశ్వంత్ తృతీయ బహుమతి సాధించారు. కార్యక్రమంలో ఏటీపీ రాజు, డిప్యూటీ వార్డెన్ తేజస్వి, మ్యూజికల్ టీచర్ రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెజొనెన్స్ శ్రీనగర్, హార్వెస్ట్ విద్యార్థుల వనభోజనాలు

వనభోజనాల్లో రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులతో డైరెక్టర్ కృష్ణవేణి

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 18: నగరంలోని రెజొనెన్స్‌శ్రీనగర్ పాఠశాల విద్యార్థు లు సోమవారం స్థానిక చెరుకూరి మామిడితోటలో వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆడిపాడారు. కార్తీకమాసంలో ఇలాంటివి ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల్లో మానసికోల్లాసం పెంపొందుతుందని డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణి, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

'హార్వెస్ట్'లో..

నృత్యాలు చేస్తున్న హార్వెస్ట్ విద్యార్థులు, టీచర్లు

నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు సోమవారం వనవిహారం కార్యక్రమా న్ని నిర్వహించా రు. వివిధ రకాల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మ్యూజిక్ షో చేశారు. రీక్రియేషన్ గేమ్స్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి పాల్గొన్నారు.

'న్యాస్ ఉత్తమ ఫలితాలను సిద్ధం చేయాలి'

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 18: డిసెంబర్ 4న జాతీయస్థాయిలో నిర్వహించే న్యాస్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా 3, 6, 9 తరగతుల విద్యార్థులను సిద్ధం చేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కేశవపట్నం రవికుమార్ సూచించారు. నగరంలోని పుట్టకోట ఎంపీపీఎస్, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

జిల్లా గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 18: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలో భాగంగా 'పట్టణీకరణ వల్ల జరుగుతున్న కాలుష్యం' అనే అంశంపై జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సెక్రటరీ వీ.అర్జున్, సంఘ అధ్యక్షులు రాజు, కార్యదర్శి ఇమామ్, సిబ్బంది లలితకుమారి, రవిబాబు, కిశోర్, అఖిల్, భాస్కర్‌రావు, రోజా, విజయకుమారి పాల్గొన్నారు.

'మెడికల్ బిల్లుల మంజూరులో జాప్యం వద్దు'

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 18: ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ బిల్లుల మంజూరులో జాప్యాన్ని నివారించాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. పారదర్శకంగా బిల్లులు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం మెడికల్ సూపరింటెండెంట్‌కి వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు నాగమల్లేశ్వరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుడికి ఆర్థికసాయం

కొణిజర్ల, నవంబర్ 18 : మండలంలోని చిన్నమునగాల గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు, ఎల్క్ట్రీషియన్ షేక్ నాగుల్‌మీరా ఇటీవల విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. ఆయనకు కాంగ్రెస్ నాయకులు, గోపవరం పీఏసీఎస్ చైర్మన్ చెరుకుమల్లి రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ షేక్ మదార్‌సాహేబ్, గుండెబోయిన నరసింహారావు, కొత్తపల్లి నాగయ్య, బాదంశెట్టి పటేల్, మాదినేని రాంబాబు, షేక్ బడేసాహేబ్, ఇల్లెందుల కృష్ణ సోమవారం పరామర్శించి గ్రామస్తుల సహకారంతో రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు.

తప్పిపోయిన వలస కూలీ

కృష్ణయ్య (ఫైల్)

ముదిగొండ, నవంబర్18: జాతీయ రహదారి నిర్మాణ సంస్థలో పని చేస్తున్న వలస కూలీ వారం రోజుల క్రితం కనపడకుండా పోయిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ముదిగొండ జాతీయ రహదారి పని నిమిత్తం ఏర్పాటు చేసిన కంకర ప్లాం టులో పనిచేసేందుకు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన జింకల కృష్ణయ్య భార్యతో కలిసి ఈ నెల 8న వచ్చాడు. నాలుగు రోజులు పనిచేసిన అనంతరం ఈ నెల 12వ తేదీ రాత్రి నుంచి కనిపించకుండా పోయాడు. కృష్ణయ్య భార్య పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకి లభించలేదు. బంధువులకు ఫోన్‌చేసినా ఎవరి వద్దకు రాలేదని చెప్పారు. దీంతో సోమవారం ముదిగొండ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనీ ఎవరైనా కృష్ణయ్యను గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని సీఐ మురళీ తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

మధిర, నవంబర్ 18: రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మధిర- మోటమర్రి రైల్వేస్టేషన్ల మధ్య సోమవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం విభరింతలపాడు గ్రామానికి చెందిన కొత్త శ్రీనివాసరావు(60) ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది సోమవారం ఉదయం మధిర- మోటమర్రి రైల్వేస్టేషన్ల మధ్య కి.మీ. నెంబర్ 528/12-14 దిగువ మెయిన్‌లైన్ రైలు పట్టాలపై వెళ్తున్న డీఎన్‌కేఐ గూడ్స్ రైలుబండి కింద పడి మృతిచెందాడు. ఈ మేరకు ఖమ్మం జీఆర్‌పీ ఎస్సై పీ భాస్కర్‌రావు కేసు నమోదు చేయగా మధిర జీఆర్‌పీ ఔట్ పోస్టు ఇన్‌చార్జి ఎస్ వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని మధిర ఆర్‌కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ సహాయంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీకి తరలించారు.

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తిరుమలాయపాలెం, నవంబర్ 18: మండలంలోని ఆకేరు, పాలేరు వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను సోమవారం ఎస్సై జగదీశ్ పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇసుక ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కారు పల్టీ.. నలుగురికి గాయాలు

పెనుబల్లి, నవంబర్18: మండలంలోని టేక